10 YEAR ANNIVERSARY 2014 - 2024

# పెన్ పవర్

తెలంగాణ రౌండప్

గురువారం 6 ఫిబ్రవరి 2025 పేజీలు 8


సూరారం కట్ట మైసమ్మ తల్లి..

- ఆలయానికి సంబంధించిన హుండీలకు తాళం వేసి సీల్ వేసిన దేవాదాయ ధర్మాదాయ శాఖ..
- సూరారం కట్టమైసమ్మతల్లి దేవస్థానం ఈఓగా కృష్ణమాచార్యులు..
- ఈసారి జాతర ఉత్సవాలు స్థానిక ఆలయ కమిటి ఆధ్వర్యంలో నిర్వహిస్తారన్న ఈఓ..
- జాతర అనంతరం ఆలయం పూర్తిగా తమ ఆధీనంలోకి వస్తుందన్న ఈఓ కృష్ణమాచార్యులు..
- ఆలయాన్ని స్వాధీనపరచుకోవాలని కోర్టు ఉత్తర్వుల ప్రకారం బుధవారం స్వాధీనం..

# దేవాదాయ శాఖ ఆధీనంలోకి...
# సూరారం కట్టమైసమ్మ ఆలయం

## బుధవారం సహాయ కమిషనర్ శేఖర్ ఆధ్వర్యంలో స్వాధీన పరుచుకున్నట్లు ఈఓ వెల్లడించారు..

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఫిబ్రవరి 5: మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ మండలం సూరారం శ్రీ కట్ట మైసమ్మ తల్లి దేవాలయాన్ని బుధవారం ఎండోమెంట్ అధికారులు స్వాధీనపరుచుకున్నారు.. దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు సహాయ కమిషనర్ శేఖర్, ప్రణీత్ కుమార్, ఇన్స్పెక్టర్, ఇతర సిబ్బంది డిపుటేషన్ స్టాప్ ద్వారా కట్ట మైసమ్మ దేవాలయంలోని హుండీలకు సీల్ వేసినట్లు ఓ ప్రకటనలో తెలిపారు.. బుధవారం నుండి కట్ట మైసమ్మ తల్లి ఆలయం ఇకపై, దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధీనంలో ఉంటుందని పేర్కొన్నారు.. సూరారం కట్ట మైసమ్మ తల్లి ఆలయ ఈఓగా జై కృష్ణమాచార్యులు నియమితులైనట్లు తెలిపారు.. నాలుగు రోజుల్లో కట్టమైసమ్మ జాతర నేపథ్యంలో ఇలాంటి నిర్ణయం తీసుకోవడంతో అమ్మవారి భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఈఓ కృష్ణమాచార్యులు తెలిపారు..


హుండీకి తాళంవేసి సీల్ వేస్తున్న దేవాదాయశాఖ సిబ్బంది..

సూరారం కట్టమైసమ్మ తల్లి ఆలయ ఆదాయం కంటే ఐదంతలు ఎక్కువ ఆదాయం ఉన్న, 50 ఏళ్ళుగా గాజులరామారంలో కొలువై ఉన్న చిత్తారమ్మదేవి ఆలయాన్ని కూడా దేవాదాయశాఖ అధికారులు స్వాధీన పరచుకోవాలని పలువురు కోరుతున్నారు.. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని సూరారం కట్ట మైసమ్మ ఆలయం అభివృద్ధితో పాటు, గాజులరామారం చిత్తారమ్మ దేవి ఆలయాన్ని మరింత అభివృద్ధి చేయాలని కోరుతున్నారు..


ప్రధాన అర్చకులు శశాంక చారిని వివరాలు అడిగి తెలుసు కుంటున్న ఎండోమెంట్ అధికారులు..


ఆలయాన్ని స్వాధీన పరచుకుని, హుండీలకు సీల్ వేస్తున్న ఎండోమెంట్ అధికారులు..

## కీసరగుట్ట బ్రహ్మోత్సవాలపై.. మేడ్చల్ కలెక్టరేట్‌లో సమీక్ష..

### దైవదర్శనానికి సామాన్య ప్రజలకే పెద్దపీట: ప్రభుత్వ ఛీఫ్‌విప్ పట్నం మహేందర్ రెడ్డి..



- కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలపై మేడ్చల్ కలెక్టరేట్‌లో సమీక్షా సమావేశం..
- ఈ నెల 24 నుండి మార్చి 1 వరకు స్వామివారి దేవాలయ బ్రహ్మోత్సవాలు..
- సమావేశానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి హాజరయ్యారు..
- జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, ముఖ్య అతిథికి మొక్కను అందజేసి ఆహ్వానించారు..
- ఈనెల 26న మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని ఘనంగా ఏర్పాట్లు నిర్వహించాలి.
- స్వామివారి దర్శనార్థం సామాన్య ప్రజలకి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలకి ఆదేశాలు..
- వివిధ శాఖల సమన్వయంతో బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశం..

-2 లో

## చెరువులు-ప్రభుత్వ భూముల కబ్జాలపై..
# చర్యలు తీసుకోండి..

### కుత్బుల్లాపూర్ డిప్యూటీ తహశీల్దార్‌కి ఆకుల సతీష్ ఆధ్వర్యంలో ఫిర్యాదు..

-3 లో

- గాజులరామారం సర్వే నెంబర్ 329, 307 ప్రభుత్వ భూమిలో కబ్జాలపై చర్యలు తీసుకోవాలి..
- మద్దెల చెరువు, చిన్న బంధం కుంట, చెరువుల ఎఫ్‌టిఎల్ బఫర్ ఆక్రమణ అక్రమ నిర్మాణాలు..
- అధికార పార్టీ నేతల పాత్రపై చర్యలు తీసుకోవాలని ఆకుల సతీష్ డిమాండ్..








- కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలపై మేడ్చల్ కలెక్టరేట్‌లో సమీక్షా సమావేశం..
- ఈ నెల 24 నుండి మార్చి 1 వరకు స్వామివారి దేవాలయ బ్రహ్మోత్సవాలు..
- సమావేశానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి హాజరయ్యారు..
- జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, ముఖ్య అతిథికి మొక్కను అందజేసి ఆహ్వానించారు..
- ఈనెల 26న మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని ఘనంగా ఏర్పాట్లు నిర్వహించాలి.
- స్వామివారి దర్శనార్థం సామాన్య ప్రజలకి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలకి ఆదేశాలు..
- వివిధ శాఖల సమన్వయంతో బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశం..

# కీసరగుట్ట బ్రహ్మోత్సవాలపై.. మేడ్చల్ కలెక్టరేట్‌లో సమీక్ష..

## దైవదర్శనానికి సామాన్య ప్రజలకే పెద్దపీట: ప్రభుత్వ ఛీఫ్‌విప్ పట్నం మహేందర్ రెడ్డి..





మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఫిబ్రవరి 5:కీసర గుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ బ్రహ్మోత్సవాలలో దైవదర్శనం కల్పించడంలో సామాన్య ప్రజలకు పెద్దపీట వేయాలని ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు..బుధవారం కలెక్టరేట్‌లో కీసర గుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ బ్రహ్మోత్సవాలపై ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశానికి ఎంఎల్ఏ మల్లారెడ్డితో కలిసి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.. ఈ సందర్భంగా చీఫ్ విప్ మాట్లాడుతూ ఈ నెల 26న మహాశివరాత్రిని పురస్కరించుకొని దైవదర్శనం కోసం వచ్చే సామాన్య ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా సకాలంలో ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా యంత్రాంగానికి సూచించారు.. అదేవిధంగా కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ బ్రహ్మోత్సవాలు ఈనెల 24 నుండి మార్చి 1వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు..ఈ ఉత్సవాలకు 6 నుండి 7 లక్షల మంది భక్తులు హాజరవుతారని, జిల్లాలోని వివిధ శాఖల, జిల్లా అధికారులు ఒకరికొకరు సమన్వయం చేసుకుంటూ ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు.. ఈ బ్రహ్మోత్సవాలకు అవసరమైన నిధుల కేటాయింపుకై ముఖ్యమంత్రితో మాట్లాడి తప్పకుండా సమకూరుస్తామని అన్నారు..




## వయో వృద్ధులకు, దివ్యాంగులకు ఉచిత షెటిల్ బస్సులు..

వయోవృద్ధులు, దివ్యంగులకు ఇబ్బంది కలుగకుండా వై జంక్షన్ నుండి దేవాలయం వరకు ఉచిత ఆటోలను, షెటిల్ బస్సులను ఉంచాలన్నారు. భక్తుల సౌకర్యార్థం ఎక్కడికక్కడే సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా పోలీస్ శాఖ వారు తగిన బందోబస్తు ఏర్పాటు చేసి, అన్ని శాఖల సమన్వయంతో సమీకృత కంట్రోల్ రూమ్ సముదాయాన్ని ఏర్పాటు చేసి పోలీస్ శాఖ వారు పర్యవేక్షించాలని సూచించారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆలయ పరిసర ప్రాంతాలలో అగ్ని మాపక సిబ్బంది, ఫైర్ ఇంజిన్ అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు..

డిసిపి పద్మజ మాట్లాడుతూ కీసర గుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల నిర్వహణలో జిల్లా అధికారులందరు సమన్వయంతో పనులను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సూచించారు. ఏర్పాట్ల నిర్వహణలో ఏవైన సమస్యలు తలెత్తితే సంబంధిత శాఖలు సమన్వయం చేసుకుంటూ పనులు పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లురాధికా గుప్తా, విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ, కీసర ఆర్డిఓ వెంకట ఉపేందర్ రెడ్డి, ఆలయ ఛైర్మన్ తటాకం నారాయణ శర్మ, ఆలయఈఓ సుధాకర్ రెడ్డి, పోలీసు అధికారులు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరు పాల్గొన్నారు..

## వసతుల కల్పనకు ఆయా శాఖల అధికారులకు సూచనలు..

వాహనాల పార్కింగ్ స్థలంలో ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా తగిన రీతిలో బారికేడ్‌లతో ఏర్పాటు చేయాలని, ఆర్ అండ్ బి అధికారులకు సూచించారు. స్థానిక వాటర్ ట్యాంకులను శుభ్రపరిచి, అవసరమైన చోట మరుగుదొడ్ల మరమత్తులు, లేని చోట తాత్కాలిక టాయిలెట్లను ఏర్పాటు చేయాలన్నారు. నిరంతరాయంగా విద్యుతు సరఫరా ఉండాలని, రహదారి వెంట విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని విద్యుత్తు శాఖ అధికారులకు సూచించారు.. కొలను దగ్గర గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని మత్స్యశాఖ అధికారులను ఆదేశించారు.. 24 గంటల పాటు అంబులెన్సులతో కూడిన వైద్య సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య అధికారిని ఆదేశించారు.. భక్తుల సౌకర్యార్థం అన్ని ప్రాంతాల నుండి అదనపు బస్సులను, ఏర్పాటు చేయాలనీ ఆర్టీసీ అధికారులను సూచించారు..

## వైభవోపేతంగా బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తాం: జిల్లా కలెక్టర్ గౌతమ్..

మేడ్చేల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతమ్ మాట్లాడుతూ మేడ్చల్ జిల్లాలో కీసర గుట్ట (కేసరగిరి) శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ బ్రహ్మోత్సవాలను ప్రతియేటా మాదిరిగానే ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు..వివిధ శాఖల అధికారుల సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా అధికారులను కలెక్టర్ ఆదేశించారు.. బ్రహ్మోత్సవాలలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సూచించారు.. దైవదర్శనానికి ఏర్పాటు చేసే 6 క్యూ లైన్‌లలో మూడు క్యూ లైన్‌లను సామాన్య భక్తులకు ఏర్పాటు చేసి వారికి ఎలాంటి ఇబ్బంది కలుగకుండా చూడాలని కలెక్టర్ ఆలయ అధికారులను ఆదేశించారు.. శీఘ్ర దర్శనం, అభిషేకం టిక్కెట్లు ఆన్లైన్ లో కూడా అందుబాటులో ఉంటాయన్నారు. భక్తులకు త్రాగునీరు, నిత్యావసరాలు కావలసిన నీటిని సరఫరా చేయాలని మిషన్ భగీరథ అధికారులకు కలెక్టర్ సూచించారు. 24 గంటలు పారిశుద్ధ్య కార్మికులతో దేవాలయ ప్రాంగణం, పరిసరాలు పరిశుభ్రాంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు..

# చెరువులు-ప్రభుత్వ భూముల కబ్జాలపై.. చర్యలు తీసుకోండి..

## కుత్బుల్లాపూర్ డిప్యూటీ తహశీల్దార్‌కి ఆకుల సతీష్ ఆధ్వర్యంలో ఫిర్యాదు..

- గాజులరామారం సర్వే నెంబర్ 329, 307 ప్రభుత్వ భూమిలో కబ్జాలపై చర్యలు తీసుకోవాలి..
- మద్దెల చెరువు, చిన్న బంధం కుంట, చెరువుల ఎఫ్‌టిఎల్ బఫర్ ఆక్రమణ అక్రమ నిర్మాణాలు..
- అధికార పార్టీ నేతల పాత్రపై చర్యలు తీసుకోవాలని ఆకుల సతీష్ డిమాండ్..



కుత్బుల్లాపూర్ డిప్యూటీ తహశీల్దార్‌కి ఫిర్యాదు చేస్తున్న ఆకుల సతీష్..



**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఫిబ్రవరి 5:** కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారం సర్వే నెంబర్ 329, 307 ప్రభుత్వ భూముల కబ్జాలపై తణమే చర్యలు చేపట్టాలని బుధవారం ఆకుల సతీష్ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ డిప్యూటీ తహశీల్దార్‌కి ఫిర్యాదు చేశారు.. చిన్న బంధం కుంట, మద్దెల చెరువులోని చెరువు ఎఫ్‌టిఎల్, బఫర్‌జోన్ ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపట్టిన, వ్యవహారంలో, అధికార పార్టీ నేతల ప్రమేయంపై చర్యలు తీసుకోవాలని సతీష్ డిమాండ్ చేశారు.. డిప్యూటీ ఎమ్మార్వోకి పూర్తి ఆధారాలతో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.. ఆకుల సతీష్ మాట్లాడుతూ ప్రభుత్వ భూముల ఆక్రమణలో అధికార పార్టీ నేతల పాత్ర ఉందని, సంవత్సర కాలంగా సర్వేనెంబర్ 329 ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.. అదేవిధంగా చిన్న బంధం కుంట చెరువులో గత ఏప్రిల్ నెలలో బఫర్ జోన్ ఆక్రమణపై, సర్వేనెంబర్ 307 ప్రభుత్వ భూమిని అనుకొని ఐదు ఎకరాల ప్రభుత్వ భూమి ఆక్రమణ మట్టితో నింపి, చిన్న చిన్న నిర్మాణాలు, విద్యుత్ స్తంభాలు మీటర్ల మంజూరుపై చర్యలు తీసుకోవాలని ఈ రెండు సర్వే నెంబర్‌లలో ప్రభుత్వ భూమి ఆక్రమణ అక్రమ నిర్మాణాలు తొలగించాలని కోరారు..గాజులరామారం ప్రభుత్వ భూముల కబ్జాలపై పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోవడమే గాక, కబ్జాదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆకుల సతీష్, జయశంకర్, చందు, అరుణ్ రావు, ముఖేష్ కోరారు.





# తనకు కేసీఆర్ ఫోన్ చేశారనే వార్తలపై ఈటల రాజేందర్ స్పందన

హైదరాబాద్ పెన్ పవర్:బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ కు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నుంచి ఫోన్ కాల్ వెళ్లిందని... మళ్లీ కలిసి పని చేద్దామని కేసీఆర్ పిలిచారనే ప్రచారం సోషల్ మీడియాలో జోరుగా సాగుతోంది. ఈ ప్రచారంపై ఈటల స్పందించారు.ఇదంతా తప్పుడు ప్రచారమేనని ఈటల కొట్టిపడేశారు. తానంటే గిట్టని వాళ్లు, సోషల్ మీడియాలో ఉండే సైకోలు, శాడిస్టులు మాత్రమే ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేస్తారని ఆయన మండిపడ్డారు. ఈ ప్రచారంలో నిజం లేదని స్పష్టం చేశారు. బీఆర్ఎస్, కేసీఆర్ గురించి తాను స్పష్టంగా తన అభిప్రాయాలను చెపుతున్నప్పటికీ... కావాలనే తనపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తనపై తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. పార్టీలు మారడం అనేది పిల్లల ఆటకాదని ఈటల వ్యాఖ్యానించారు. తామంతా బాధ్యత గల పొలిటీషియన్లమని చెప్పారు. వాళ్లది వాళ్ల పార్టీ, తమది తమ పార్టీ అని అన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తీసుకురావడమే తన లక్ష్యమని చెప్పారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో సరైన సమాచారం లేదని... ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన కులగణనలో కూడా శాస్త్రీయత లోపించిందని విమర్శించారు.వైఎస్ రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్నప్పుడే బీసీ-ఈ గ్రూపు తీసుకొచ్చారనేది తప్పుడు వాదన అని ఈటల అన్నారు. అంతకు ముందే కొన్ని ముస్లిం కులాలు బీసీ-బీ గ్రూపులో ఉన్నాయని చెప్పారు. తెలంగాణలో ప్రస్తుతం ఉన్న కులాలను గుర్తించిన తర్వాతే కులగణన చేయాలని డిమాండ్ చేశారు. ఇలాంటివి చేయకుండా కులగణన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని విమర్శించారు. ఇదంతా డైవర్షన్ పాలిటిక్స్ లో భాగమేనని... దీనివల్ల ప్రజలకు ఉపయోగం లేదని చెప్పారు. విద్యార్థిగా ఉన్నప్పుడు తాను విద్యార్థి సంఘాల లో చురుకుగా ఉండేవాడినని ఈటల తెలిపారు. సోషల్ వెల్ఫేర్ హాస్టల్ లో తాను చదువుకున్నానని... విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఎన్నో ఉద్యమాల్లో పాల్గొన్నానని చెప్పారు. విద్యార్థుల హక్కుల కోసం ఎప్పుడూ నిలబడతానని అన్నారు. ఎంతో నిబద్ధతతో రాజకీయాలు చేస్తున్న వ్యక్తిని తానని చెప్పారు.

## 6 వేల కోట్ల అప్పుకు..14 వేల కోట్లు వసూలు చేస్తారా:విజయ్ మాల్యా కేసు



**హైదరాబాద్ పెన్ పవర్:**బ్యాంకులకు అప్పు ఎగవేత కేసులో విదేశాలకు పారిపోయిన వ్యాపారవేత్త విజయ్ మాల్యా కర్ణాటక హైకోర్టును ఆశ్రయించారు. తాను బ్యాంకులకు చెల్లించాల్సి అప్పులు రూ. 6వేల200 కోట్లు అయితే రూ.14వేల కోట్లు రికవరీ చేశారని బ్యాంకుల రుణాల రికవరీ ఖాతాలను తనకు అప్పగించాలని కోరుతూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. మాల్యా తరపున సీనియర్ న్యాయవాది సాజన్ పూవయ్య వాదనలు వినిపించారు. విజయ్ మాల్యా బ్యాంకులకు రూ. 6,200 కోట్లు తిరిగి చెల్లించాల్సి ఉండగా..రూ.14వేలకోట్లు రికవరీ చేశారు. ఈ విషయాన్ని స్వయంగా ఆర్థిక మంత్రి నిర్మలా సీతా రామన్ లోక్ సభకు తెలియజేశారని మాల్యా తరపు న్యాయవాది చెప్పారు.రూ.10,200కోట్లు అదనంగా రికవరీ అయ్యాయని వాదించారు. మొత్తం రుణం చెల్లించి నప్పటికీ ఇంకా కేసును కొనసాగిస్తున్నారని అన్నారు. అందువల్ల రుణం మొత్తానికి సంబంధించిన స్టేట్ మెంట్ ను బ్యాంకులు విజయ్ మాల్యాకు అందించేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు.

మాల్యా పిటిషన్ ఆధారంగా జస్టిస్ ఆర్ దేవదాస్ నేతృత్వంలోని కర్ణాటక హైకోర్టు ధర్మాసనం బ్యాంకులు, లోన్ రికవరీ అధికారులకు నోటీసులు జారీ చేసింది. బ్యాంకులనుంచి రుణాలు తీసుకొని ఎగ్గొట్టారన్న ఆరోపణలతో విజయ్ మాల్యా .. ప్రస్తుతం లండన్ లో ఉంటున్నారు. ఈ కేసులో విజయ్ మాల్యాను భారత్ కు అప్పగించే ప్రయత్నాలు జరుగుతున్నాయి.

## హైదరాబాద్ ఎల్బీ నగర్‌లో విషాదం.. పాపం ఈ అడ్డా కూలీలు.. పనికి పోతే ప్రాణాలే పోయినయ్..




**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ సిటీలోని ఎల్బీ నగర్ లో విషాదం చోటుచేసుకుంది. ఓ సెల్లార్ గుంత తీస్తుండగా గోడ కూలింది. అపార్ట్‌మెంట్ కోసం తీసిన సెల్లార్ లో పిల్లర్స్ కోసం పనులు చేస్తుండగా ఒక్కసారిగా గోడ కూలింది. ఈ ఘటనలో మొత్తం ముగ్గురు మృతి చెందగా పోలీసులు, ఫైర్ సిబ్బంది రెండు మృతదేహాలను బయటకు తీశారు. మృతి చెందిన వారు అంతా బంధువులే. మృతులు ఖమ్మం జిల్లా కొంజర్లకు చెందిన వీరయ్య, రాము(20), వాసు(21).పెద్ద అంబర్ పేట్ లో నివాసం ఉంటూ అడ్డా మీద కూలీలుగా పనికి వెళుతుండేవారు.వీరిని అడ్డా మీద నుంచి తీసుకువచ్చి కాంట్రాక్టర్ పనులు చేపిస్తున్నట్లు తెలిసింది. పోలీసులు చనిపోయిన వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. రోజూలానే పనికి వచ్చిన ఆ కూలీల బతుకులు ఇలా తెల్లారిపోవడంతో విషాదం నెలకొంది.

# హైదరాబాద్‌లో ఇన్‌కం ట్యాక్స్ స్కామ్..46 లక్షల జీతం.. పార్టీకి 45 లక్షలు విరాళం ఇచ్చినట్లు క్లెయిమ్




**హైదరాబాద్ పెన్ పవర్:**ఐటీ ఉద్యోగులు చాలా తెలివి గల వారని తెలుసు..ఇంత స్మార్ట్ అని మాత్రం తెలియదు. ఐటీ రిటర్న్లు కోసం వచ్చిన జీతం మొత్తం పార్టీలకు విరాళం ఇచ్చినట్లు ఐటీ రిటర్న్లు కు క్లెయిమ్ చేసుకున్నారు. ఒక్కరు కాదు ఇద్దరు కాదు.. దాదాపు 30 కంపెనీలకు చెందిన ఐటీ ఉద్యోగులు దాదాపు రూ. 110 కోట్ల ఐటీ రిటర్న్లు స్కామ్ చేశారు. ఇక ఐటీ శాఖ చూస్తూ ఉంటదా..సెక్షన్ 80GCC కింద తప్పుడు మార్గంలో ఐటీ రిటర్న్లు కోసం దాఖలు చేసిన వారిపై చర్యలకు సిద్దమైంది.. 2021-22 నుంచి 2023-24 వరకు ఐటీ రిటర్న్లు సంబంధించిన స్క్రూట్నీ లో ఈ స్కామ్ బయటపడింది.

హైదరాబాద్‌లో దాదాపు30 కంపెనీలకు చెందిన ఉద్యోగులు..రిజిస్టర్ చేయబడని గుర్తింపులేని పార్టీలకు విరాళాలు ఇచ్చినట్లు ఐటీ రిటర్న్లు కు దాఖలు చేసినట్లు ఐటీ శాఖ దృష్టికి వచ్చింది.పొలిటికల్ పార్టీలకు విరాళాల ద్వారా రాయితీలు పొందే ఇన్ కమ్ ట్యాక్స్ యాక్ట్ సెక్షన్ 80GCCని ఉపయోగించుకొని ఆర్థిక లాభం కోసం ఐటీ నిపుణులు మోసం చేసినట్లు గుర్తించారు. హైదరాబాద్ లోని 36 కంపెనీలకు చెందిన ఐటీ నిపుణులు పొలిటికల్ విరాళం ముసుగులో ఐటీ రిటర్న్లు క్లెయిమ్ చేసిన రూ.110 కోట్ల రీఫండ్ స్కామ్‌ను ఐటీ శాఖ దర్యాప్తులో బయటపెట్టింది.రూ.46 లక్షల జీతం ఉన్న ఒక ఐటీ ఉద్యోగి ఒక పార్టీకి రూ.45 లక్షలు విరాళంగా ఇచ్చినట్లు చెప్పుకోవడం విచారణ అధికారులను ఆశ్చ ర్యానికి గురి చేసింది. రిటర్న్‌లను దాఖలు చేసే ఐటీ ఉద్యోగులు ఉపయోగించే సాధారణ ఇమెయిల్ చిరునామాను పరిశోధకులు ట్రాక్ చేసినప్పుడు స్కామ్ విషయం బయటపడింది.

ఇక ఈ స్కామ్ లో గుజరాత్, తెలంగాణ తోపాటు ఇతర రాష్ట్రాలకు చెందిన ఐటీ ఉద్యోగులు ఉన్నారు. వీరు విరాళాలు ఇచ్చిన పార్టీలు ఎన్నికల్లో పోటీ చేయలేదు.. కనీసం ఎన్నికల సంఘం గుర్తింపు కూడా లేదని తేలింది. ఇలా చేసిన ఐటీ ఉద్యోగులపై ఐటీ శాఖ చర్యలకు సిద్దమయింది. వారి రీఫండ్ క్లెయిమ్ లను తిరస్కరించే యోచనలో ఉంది.. సదరు ఉద్యోగులకు నోటీసులు పంపించింది.

సెక్షన్ 80GGCని ఫ్రాడ్ జరగకుండా ఐటీ శాఖ చర్యలు చేపట్టింది. హైదరాబాద్‌లోని దాని దర్యాప్తు విభాగం ఆ 30 కంపెనీలలో ఔట్రీచ్ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఉద్యోగులు పన్ను రిటర్న్‌లలో మోసపూరిత క్లెయిమ్‌లు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించింది.

# హార్డ్ డిస్క్ లో ప్రైవేట్ వీడియోలు... లావణ్యను చంపేందుకు మస్తాన్ సాయి ప్లాన్..




**హైదరాబాద్ పెన్ పవర్:**లావణ్య కేసులో మస్తాన్ సాయి రిమాండ్ రిపోర్టులో కీలక విషయాలు బయట పడ్డాయి. అమ్మాయిల ప్రైవేట్ వీడియోలు ఉన్న హార్డ్ డిస్క్ కోసం లావణ్యను చంపేందుకు మస్తాన్ సాయి ప్లాన్ చేశాడని పోలీసులు రిమాండ్ రిపోర్ట్ లో తెలిపారు. జనవరి 30 న లావణ్య ఇంటికెళ్లి హత్యాయత్నం చేసినట్లు వెల్లడించారు. డ్రగ్స్ టెస్ట్ లో మస్తాన్ సాయికి పాజిటివ్ వచ్చిందని చెప్పారు. న్యూడ్ వీడియోల కేసులో మస్తాన్ సాయితో పాటు అరెస్టు అయిన కాజాకు కూడా డ్రగ్ టెస్ట్ లో పాజిటివ్ వచ్చిందన్నారు.. ఇద్దరిపై NDPS యాక్ట్ కింద కేసు నమోదు చేశారు పోలీసులు

**లావణ్యవి 40 ప్రైవేట్ వీడియోలు**

అమ్మాయిలతో పరిచయం పెంచుకోవడం..సన్నిహితంగా ఉండడం..వారికి తెలియకుండా వీడియోలు రికార్డ్ చేయడం..వారిని బ్లాక్ మెయిల్ చేయడం.. అత్యాచారం చేయడం ఇదే మస్తాన్ సాయి అసలు భాగోతం. మనోడు 200లకు పైగా ప్రైవేట్ వీడియోలను సేకరించి పెట్టుకున్నాడు. ఏకంగా దీని కోసం ఒక హార్డ్ డిస్క్ నే పెట్టుకున్నాడు. ఈ హార్డ్ డిస్క్ ను లావణ్య పోలీసులకు ఇచ్చిన సంగతి తెలిసిందే.. పోలీసులు స్వాధీనం చేసుకున్న ఈ హార్డ్ డిస్క్ లో చాలా మంది సినీ ప్రముఖుల ప్రైవేట్ వీడియోలను,డ్రగ్స్ సేవిస్తూ ఉన్న వీడియోలను మస్తాన్ సాయి రికార్డ్ చేశాడు. ద

ఓ పార్టీలో లావణ్యకు డ్రగ్స్ ఇచ్చిన వీడియోలు కూడా మస్తాన్ సాయి హార్డ్ డిస్క్ లో ఉన్నాయి. మస్తాన్ సాయి నిఖిల్ ఫోన్ కూడా హ్యాక్ చేశాడు. 100కు పైగా పలువురి వీడియోలు రికార్డ్ చేశాడు మస్తాన్ సాయి. లావణ్యకు చెందిన 40 ప్రైవేట్ వీడియోలను రికార్డ్ చేశాడు మస్తాన్ సాయి.

# భీష్మ ఏకాదశి ఎప్పుడు.. ఆ రోజు ఏం చేయాలి.. ఏం చేయకూడదు



**హైదరాబాద్ పెన్ పవర్:**హిందూ మతంలో ప్రతి నెల శుక్ల పక్షం, కృష్ణ పక్షం ఏకాదశి రోజున విష్ణువుని పూజించడం చాలా ప్రాముఖ్యత ఉంటుంది. మాఘ మాసం శుక్ల పక్షం ఏకాదశి రోజున భీష్మ ఏకాదశి లేదా జయ ఏకాదశి జరుపుకుంటారు. ఈ ఏడాది ( 2025) భీష్మ ఏకాదశిని ఫిబ్రవరి 8 న జరుపుకుంటారు.హిందూ పంచాగం ప్రకారం భీష్మ ఏకాదశి మాఘమాసం శుక్ల పక్షం 11వ రోజున వస్తుంది.

**భీష్మ ఏకాదశి శుభ ముహూర్తం**

ఏకాదశి తిథి ప్రారంభం: ఫిబ్రవరి 7వ తేదీ ఉదయం 9.26 గంటలకు

ఏకాదశి తిథి ముగింపు: ఫిబ్రవరి 8 వ తేది రాత్రి 8.15 గంటల వరకు

ఫిబ్రవరి 8వ తేదీ సూర్యోదయం నాటికి ఏకాదశి ఉన్న కారణంగా భీష్మ ఏకాదశి ఫిబ్రవరి 8న జరుపుకోవాలని పండితులు చెబుతున్నారు. ఈ రోజున ఉపవాస దీక్షను పాటిస్తారు. అలాగే శ్రీ మహా విష్ణువును, లక్ష్మీ దేవిని పూజిస్తారు.

**భీష్మ ఏకాదశి రోజున ( ఫిబ్రవరి 8) చేయాల్సిన పనులు**

భీష్మ ఏకాదశి నాడు తెల్లవారుజామున లేచి స్నానం చేసి పూజా మందిరాన్ని శుభ్రం చేసుకోవాలి.

ఆ తరువాత పీటపై పసుపు రంగు కొత్త గుడ్డను ఉంచి కొద్దిగా బియ్యం పోసి వాటిపై తమలపాకు పెట్టి..విష్ణుమూర్తి.. లక్ష్మీ దేవి విగ్రహాలను లేదా చిత్రపటాన్ని ప్రతిష్ఠించుకోవాలి.

సంకల్పం చెప్పుకుని ఉపవాస దీక్ష చేపట్టి, విష్ణువును పూజించండి.

షోడశపచార పూజలు చేసి పసుపు.. కుంకుమ.. గంధం సమర్పించండి. పూలలో పసుపురంగు పూలు ఉండే విధంగా చూసుకోండి.

విష్ణు సహస్రనామం చదవండి. లేకపోతే శ్రద్దగా.. భక్తితో వినండి. అలాగే లక్ష్మీ దేవిని పూజించండి.

తులసి చెట్టు వద్ద దీపం వెలిగించి.. ధూప .. దీప.. నైవేద్యం సమర్పించండి. పాలు.. కొబ్బరితో చేసిన స్వీట్లను నైవేద్యంగా సమర్పించండి.

ఏకాదశి నాడు పేదవారికి ఆహార పదార్ధాలు ... డబ్బును దానం చేయాలి.

**చేయకూడనివి**

ఏకాదశి రోజున బియ్యంతో తయారు చేసిన పదార్థాలను తినకూడదు.

గొడవలు, తగాదాలు .. హింసకు పాల్పడకండి.

మద్యం ..ధూమపానం .. పొగాకు .. మొదలైన వాటికి దూరంగా ఉండంది.

వెల్లుల్లి, ఉల్లిపాయ, వంకాయ, తమలపాకు, మాంసాహార పదార్థాలను తినకూడదు.

భోగభాగ్యాలు, మోసం, జూదం మొదలైన చెడు పనులకు దూరంగా ఉండాలి.

ఇతరుల గురించి చెడుగా మాట్లాడకుండా ఉండండి.దక్షిణ భారతీయులు భీష్మ ఏకాదశి అంటే.. ఉత్తర భారతదేశంలో జయ ఏకాదశి అంటారు. భీష్ముడు ఉత్తరాయణ పుణ్య కాలంలో తనువు చాలించాడు. భీష్ముడు చనిపోయే ముందు ధర్మరాజుకి విష్ణు సహస్ర నామాన్ని బోధించిన పవిత్రమైన తిథిని ఏకాదశి అంటారు. ఈరోజు భీష్ముడికి తర్పణం

చేసి మహా విష్ణువుని పూజించిన వారికి స్వర్గ ప్రాప్తి కలుగుతుందని నమ్ముతారు. ఈరోజు ఏ కార్యం తలపెట్టినా కూడా అది ఖచ్చితంగా విజయవంతం అవుతుంది. భీష్మ ఏకాదశి వ్రతం చాలా శక్తివంతమైనదని నమ్ముతారు. ఈరోజు ఉపవాసం ఉంటే బ్రహ్మ హత్య పాపం నుంచి కూడా విముక్తి కలుగుతుందని విశ్వసిస్తారు.

# మందు మానేస్తున్న జర్మనీ యువత : షాక్ అవుతున్న ప్రపంచం



**హైదరాబాద్ పెన్ పవర్:**జర్మనీ దేశం.. జర్మనీలో మందు తాగటం అనేది చాలా చాలా కామన్. బహిరంగ ప్రదేశాల్లోనూ మందు కొట్టటం నేరం కాదు. అంతెందుకు మన దగ్గర 21 ఏళ్ల వరకు మందు తాగటం నేరం కదా.. జర్మనీ దేశంలో 14 ఏళ్ల నుంచే మందు కొట్టచ్చు. పార్కులు, రోడ్ల పక్కన, పబ్లిక్ ప్లేసుల్లోనూ మందు కొట్టొచ్చు.. మందు అనేది జర్మనీలో చాలా చాలా కామన్. బీరు, వైన్ అయితే మనం మంచినీళ్లు, టీ, కాఫీ తాగినట్లు తాగుతారు. ఇదంతా ఒకప్పటి మాట.. ఇప్పుడు జర్మనీ యువతలో విపరీతమైన మార్పులు వచ్చాయంట.. మందు మానేయాలనే సంకల్పానికి వచ్చారంట.. జర్మనీ దేశంలోని ఈ మార్పు ఇప్పుడు ప్రపంచ దేశాలను సైతం షాక్ కు గురి చేస్తోంది. జర్మనీలో ఒక్కో వ్యక్తి సంవత్సరానికి 107 లీటర్ల బీరు తాగుతారు. ఇది 2013 సంవత్సరం లెక్కలు. 2023 నాటికి ఇది 88 లీటర్లకు పడిపోయింది. అంటే ఒక్కో వ్యక్తి 35 లీటర్ల బీరును తగ్గించేశాడు.ఇక వైన్ విషయానికి వస్తే ఏటా లీటర్ వైన్ తాగటం తగ్గించేశారంట..

మందు అనేది జర్మనీయుల సంస్కృతి, సంప్రదాయాల్లోనే భాగం. ఒకటో శతాబ్ధం నుంచి ఈ మద్యం అలవాటు అక్కడ ఉంది. మారిన కాలంతో మందు మానేయాలని యువత గట్టిగా భావిస్తుందంట. అనారోగ్య సమస్యలు, బరువు పెరగటం, మందు తాగటం వల్ల వచ్చే ఆరోగ్య సమస్యలను దృష్టిలో పెట్టుకుని క్రమంగా మందుకు దూరం అవుతున్నారంట.

నేటి యువత అయితే ఆల్కాహాల్ ఫ్రీ బీర్ల వైపు వెళుతున్నదంట. మత్తు లేని బీరు.. పదేళ్లలోనే ఆల్కాహాల్ ఫ్రీ బీరు సేల్స్ ఏకంగా డబుల్ అయినట్లు చెబుతున్నారు. జర్మనీలో 2 కోట్ల మంది వరకు మందు బానిసలు ఉన్నారంట..

# ఆదాయపు పన్ను ఎఫెక్ట్.. హైదరాబాద్‌లో ఇళ్ల కొనుగోళ్లకు భారీ డిమాండ్



**హైదరాబాద్ పెన్ పవర్:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతామరన్.. బడ్జెట్‌లో తెలంగాణకు కేటాయింపులు చేయకపోవడం రాష్ట్ర ప్రజలను నిరాశ పరిచిందనడంలో సందేహం లేదు. బీహార్‌పై వరాల జల్లు కురిపించిన ఈ తెలుగింటి ఆడపడచు.. తెలుగు రాష్ట్ర అభివృద్ధికి వచ్చే సరికి మొండిచేయి చూపింది. రాష్ట్ర ప్రభుత్వం అడిగిన ఏ ఒక్కదానికి కేటాయింపులు జరపలేదు. అయితేనేం.. పెంచిన ఆదాయ పన్ను పరిమితి రాష్ట్ర అభివృద్ధికి దోహదపడనున్నట్లు నివేదికలు చెప్తున్నాయి. కేంద్ర ఆర్థిక మంత్రి 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఆదాయపు పన్ను పరిమితిని రూ.12 లక్షలకు పెంచారు. ఈ మొత్తానికి స్టాండర్డ్ డిడక్షన్ రూ.75వేలు కలుపుకుంటే.. రూ.12.75 లక్షలదాకా పన్నులు చెల్లించనక్కర్లేదు. ఇది మధ్యతరగతి ప్రజల పన్నులను గణనీయంగా తగ్గిస్తోంది. ముఖ్యంగా ఉద్యోగస్తుల చేతుల్లో నాలుగు రాళ్లు మిగుల్చుతోంది. ఈ ఆదాయ పన్ను మినహాయింపును ఉద్యోగులు, మధ్య తరగతి ప్రజలు బాగానే ఉపయోగించుకుంటున్నట్లు తెలుస్తోంది. కట్టాల్సిన పన్ను తగ్గింది కనుక ఆ మొత్తాన్ని ఇళ్ల కొనుగోళ్లకు ఉపయోగిస్తున్నారట. రియల్ ఎస్టేట్ సేవల సంస్థ ANAROCK నివేదికల ప్రకారం.. బడ్జెట్‌లో గృహనిర్మాణ రంగానికి ప్రధాన ప్రకటనలు లేకపోవడం వాటాదారులను నిరాశపరిచినప్పటికీ, ఆదాయ పన్ను మినహాయింపు ఉపశమనాన్ని కలిగిస్తున్నట్లు వెల్లడించింది. రూ. 12 లక్షల వరకు ఆదాయం పన్ను మినహాయింపు ఉండటం వల్ల.. నగరంలో ఇళ్ల కొనుగోళ్లు పెరిగాయని పేర్కొంది. రాబోవు రోజుల్లో ఇది మరింత ఊపందుకుంటుందని వెల్లడించింది.

# సరైన ప్రేయసి దొరికింది.. ఆమెతో లైఫ్ ఎంజాయ్ చేస్తున్నా: బిల్ గేట్స్




**హైదరాబాద్ పెన్ పవర్:** బిలియనీర్ బిల్ గేట్స్ తొలిసారి తన గర్ల్ ఫ్రెండ్ పౌలా హర్డ్ గురించి మాట్లాడారు. తనకు సరైన ప్రేయసి దొరికిందని, ఆమెతో లైఫ్ ఎంజాయ్ చేస్తున్నానని అన్నారు. ఆమెతో తన అనుబంధం గురించి మాట్లాడుతూ పౌలా హర్డ్ ను తన 'సీరియస్ గర్ల్ ఫ్రెండ్' గా అభివర్ణించారు. "నాకు పౌలా అనే సీరియస్ గర్ల్ ఫ్రెండ్ ఉండటం నా అదృష్టం. మేము సరదాగా గడుపుతున్నాం. మేమిద్దరం కలిసి ఒలింపిక్స్‌కు వెళ్లడం నుంచి ఎన్నో గొప్ప విషయాలు చేస్తున్నాం" అని నిన్న టుడేకి ఇచ్చిన ఇంటర్వ్యూలో మైక్రోసాఫ్ట్ ఫౌండర్ బిల్ గేట్స్ అన్నారు. ఇక ఈ జంట 2022 నుంచి వివిధ బహిరంగ కార్యక్రమాలలో కలిసి కనిపిస్తున్నారు. ఒరాకిల్ మాజీ సీఈఓ మార్క్ హర్డ్ భార్యే పౌలా హర్డ్. 2019లో భర్త చనిపోయాక గేట్స్ వద్దకు చేరారు. కాగా, కొన్ని కారణాల వల్ల మిలిండా ఫ్రెంచ్ 2021లో గేట్స్ నుంచి విడాకులు తీసుకున్న విషయం తెలిసిందే.

## వీడేంట్రా బాబు... ఫుల్‌గా తాగి ఆర్టీసీ బస్సుకు కింద పడుకున్నడు



**హైదరాబాద్ పెన్ పవర్:**కరీంనగర్ జిల్లాలో ఓ తాగుబోతు హల్ చల్ చేశాడు. కొత్తపల్లి మండలం చింతకుంట దగ్గర మద్యం మత్తులో ఓ వ్యక్తి ఆర్టీసీ బస్సు దగ్గర వీరంగం సృష్టించాడు. మద్యంమత్తులో బస్సు కిందకు దూరి ప్రయాణికులను భయాందోళనకు గురిచేశాడు. కాసేపు అక్కడ భయానక వాతావరణాన్ని సృష్టించాడు.అసలేం జరిగిందంటే..కరీంనగర్ నుంచి కామారెడ్డి వెళ్తున్న ఆర్టీసీ బస్సు చింతకుంట స్టేజి దగ్గర ప్రయాణికులు ఎక్కేందుకు ఆగారు. ఇంతలో మద్యం తాగిన వ్యక్తి బస్సు ఎక్కాడు. తాగిన వ్యక్తి వల్ల బస్సులో ఉన్న ప్రయాణికులు ఇబ్బందులు పడుతుండడంతో అతన్ని కిందకు దించారు కండక్టర్, డ్రైవర్. దీంతో బస్సు కిందికి వెళ్లి టైర్ల కింద పడుకున్నాడు తాగుబోతు. ప్రయాణికులంతా దిగి కిందికెళ్లి తాగుబోతును బయటికి తీసేందుకు ప్రయత్నించగా, తనను బస్సులో తీసుకు వెళ్ళాలని కాసేపు హడావుడి చేశాడు. చివరికి పోలీసులకు ఫోన్ చేస్తామని చెప్పడంతో బస్సు కింది నుంచి యటకు వెళ్లి వెళ్లిపోయాడు.

## విశాఖ కేంద్రంగా 4 రైల్వే డివిజన్లతో సౌత్ కోస్ట్ రైల్వే జోన్.. సికింద్రాబాద్ పరిధిలోని సెక్షన్ విజయవాడ డివిజన్ లోకి!




**హైదరాబాద్ పెన్ పవర్:**ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల కోరిక నెరవేరింది. ఏపీలో కొత్త రైల్వే జోన్ ఏర్పాటయింది. విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా (సౌత్ కోస్ట్) రైల్వే జోన్ ఏర్పాటును భారత రైల్వే శాఖ ఖరారు చేసింది. విశాఖ రైల్వే డివిజన్ ను దక్షిణ కోస్తా రైల్వే జోన్ లో భాగం చేశారు. ప్రస్తుతం ఉన్న వాల్తేరు డివిజన్ ను విశాఖ డివిజన్ గా మారుస్తారు. విశాఖ డివిజన్ తో పాటు రాష్ట్రంలో ఉన్న విజయవాడ, గుంటూరు, గుంతకల్లు డివిజన్లు దక్షిణ కోస్తా జోన్ లో ఉండనున్నాయి. అంతేకాదు సికింద్రాబాద్ డివిజన్ పరిధిలో ఉన్న కొండపల్లి-మోటుమర్రి సెక్షన్ ను విజయవాడ డివిజన్ లో విలీనం చేయనున్నారు. విజయవాడ శివార్లలోని కొండపల్లి ప్రాంతం సికింద్రాబాద్ డివిజన్ లో భాగంగా ఉంది. ఇకపై ఈ సెక్షన్ ను విజయవాడ డివిజన్లో భాగంగా పరిగణిస్తారు. సౌత్ కోస్ట్ రైల్వే జోన్ ను మొత్తం 410 కిలోమీటర్ల పరిధిలో ఏర్పాటు చేయబోతున్నారు. కొత్త ప్రత్యేక జోన్ ఏర్పాటుతో ఏపీలో రైల్వే సేవలు మరింత మెరుగు పడనున్నాయి. ప్రాంతీయ ప్రయాణికుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని రవాణా వ్యవస్థను మరింత సమర్థవంతంగా తయారు చేయనున్నారు.

# కుంభమేళాకు ఉచిత రైళ్లు.. టికెట్ లేకుండా ఎక్కేయొచ్చు



**హైదరాబాద్ పెన్ పవర్:**కుంభమేళాకు ఉచిత రైళ్లు ప్రకటించింది గోవా ప్రభుత్వం.. పనాజీ నుండి ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగరాజ్ వరకు మూడు ప్రత్యేక రైళ్లు నడవనున్నట్లు ప్రకటించింది గోవా ప్రభుత్వం. కుంభమేళా వెళ్లే భక్తులు ఈ రైళ్లల్లో ఉచితంగా ప్రయాణించవచ్చని తెలిపింది. గురువారం ( ఫిబ్రవరి 6 ) ఉదయం 8 గంటలకు దక్షిణ గోవాలోని మార్గోవా రైల్వే స్టేషన్ నుండి మొదటి రైలు బయలుదేరుతుందని.. మిగిలిన రెండు రైళ్లు ఫిబ్రవరి 13, 21 తేదీలలో మార్గోవా నుండి బయలుదేరుతాయని తెలిపింది ప్రభుత్వం.గోవా, ప్రయాగ్‌రాజ్ మధ్య ప్రత్యేకంగా నడిచే ప్రతి రైలు దాదాపు 1,000 మంది ప్రయాణికులను తీసుకువెళుతుందని సమాచారం. ఈ స్పెషల్ రైళ్లలో ప్రయాణించే భక్తులకు ఉచిత ప్రయాణంతో పాటు, ఉచిత భోజనం కూడా అందించనున్నట్లు తెలిపింది ప్రభుత్వం.

పనాజీ నుండి 34 గంటల ప్రయాణం తర్వాత రైళ్లు ప్రయాగ్‌రాజ్ చేరుకుంటాయని.. ప్రయాగ్‌రాజ్ చేరుకున్న తర్వాత, భక్తుల వసతి, ఆహారాన్ని ఏర్పాటు చేసే బాధ్యత తమదేనని తెలిపింది ప్రభుత్వం.

24 గంటల తర్వాత భక్తులు ప్రయాగ్‌రాజ్ నుండి తిరుగు రైలు ఎక్కాల్సి ఉంటుందని తెలిపింది ప్రభుత్వం.

ముఖ్యమంత్రి దేవ్ దర్శన్ యోజనలో భాగంగా ఈ రైళ్లను నడుపుతున్నట్లు తెలిపింది ప్రభుత్వం.18 నుంచి 60 ఏళ్ల వయసు వారు, ఎలాంటి పెద్ద ఆరోగ్య సమస్యలు లేని వారు ఈ రైళ్లలో ప్రయాణించడానికి అర్హులు అని తెలిపింది ప్రభుత్వం.

# భారత్ చేరుకున్న వలసదారుల విమానం

**అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపుతున్న ట్రంప్ సర్కార్**

**చట్టవిరుద్ధంగా దేశంలో ఉంటున్న భారతీయులను వెనక్కి పంపిన అమెరికా**

**205 మంది భారతీయులతో టెక్సాస్ నుంచి అమృత్‌సర్ చేరుకున్న విమానం**




**హైదరాబాద్ పెన్ పవర్:**అగ్రరాజ్యం అమెరికాలో కొత్తగా ఏర్పాటైన డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపుతోంది. అక్రమ వలసదారులపై మొదటి నుంచి కఠినంగా ఉంటున్న ట్రంప్.. అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత నుంచి వారి గుర్తింపు, తరలింపు ప్రక్రియను వేగవంతం చేశారు. ఈ క్రమంలో కొంతమంది భారతీయులను కూడా వెనక్కి పంపిన సంగతి తెలిసిందే. సరైన ధ్రువపత్రాలు లేకుండా, చట్టవిరుద్ధంగా తమ దేశంలోకి అడుగుపెట్టిన భారత పౌరులను ప్రత్యేక విమానంలో స్వదేశానికి పంపింది. దాంతో 205 మంది భారతీయులతో టెక్సాస్ నుంచి బయల్దేరిన అమెరికా సైనిక విమానం సీ-17 ఈరోజు మధ్యాహ్నం అమృత్‌సర్‌లోని ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో ల్యాండ్ అయింది. కాగా, ప్రత్యేక విమానంలో స్వదేశానికి వచ్చిన వారంతా పంజాబ్, దాని చుట్టుపక్కల రాష్ట్రాలకు చెందినవారని సమాచారం. అవసరమైన సోదాల అనంతరం వారిని విమానాశ్రయం నుంచి బయటకు పంపనున్నట్లు తెలుస్తోంది. ఇక రానున్న రోజుల్లో మరిన్ని విమానాలు అమెరికా నుంచి భారత్‌కు రానున్నాయని సంబంధిత అధికారులు వెల్లడించారు.

ఇదిలాఉంటే... యూఎస్ హోంలాండ్ అధికారుల గణాంకాల ప్రకారం 20,407 మంది ఇండియన్స్ వద్ద సరైన ధ్రువపత్రాలు లేనట్లు తేలింది. వీరిలో 17,940 మందిని వెనక్కి పంపేందుకు తుది ఉత్తర్వులు జారీ చేశారు. 2,467 మంది ఈఆర్ఓ (ఎన్‌ఫోర్స్‌మెంట్ రిమూవల్ ఆపరేషన్స్) నిర్బంధంలో ఉన్నారు. మొదటి విడతలో భాగంగా 205 మందిని వెనక్కి పంపించారు.

# శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ప్రయాణికుల ఆందోళన..!




**హైదరాబాద్ పెన్ పవర్:**శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ప్రయాణికులు ఆందోళనకు దిగారు. హైదరాబాద్ నుంచి తిరుపతికి వెళ్లాల్సిన విమానం సాంకేతిక కారణాలతో క్యాన్సిల్ అయింది. కానీ, అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకపోవడంతో ప్రయాణికులు మండిపడుతున్నారు. నాలుగు గంటలకు పైగా విమానాశ్రయంలో పడిగాపులు కాస్తున్నామని, అధికారులు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఫ్లైట్ క్యాన్సిల్ అయిన విషయాన్ని కూడా తమకు ఆఖరి నిమిషంలో చెప్పారంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కాగా, షెడ్యూల్ ప్రకారం ఈరోజు ఉదయం 5.30 గంటలకు అలియన్స్ ఎయిర్‌లైన్స్ కు చెందిన 91877 విమాన సర్వీసు 47 మంది ప్రయాణికులతో తిరుపతికి వెళ్లాల్సి ఉంది. అయితే, విమానంలో తలెత్తిన సాంకేతికలోపం కారణంగా రద్దు చేశారు. అప్పటికే ఎయిర్‌పోర్టు కు చేరుకున్న ప్రయాణికులు ఈ విషయం తెలియడంతో అసహనం వ్యక్తం చేస్తున్నారు. తిరుమల దర్శన సమయం కూడా దాటిపోతుందని, అధికారులు మాత్రం ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై ఎలాంటి సమాచారం ఇవ్వడంలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# దేశ స్థితిగతిని మార్చే బడ్జెట్... వికసిత్ భారత్ లక్ష్యంగా మోడీ ప్రభుత్వ అడుగులు..



**హైదరాబాద్ పెన్ పవర్:**బీజేపీ పార్టీ గంగాధర మండల అధ్యక్షుడు పంజాల ప్రశాంత్ గౌడ్ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా గంగాధర మండలం మధుర నగర్ చౌరస్తాలో బడ్జెట్ కేటాయింపులపై హర్షం వ్యక్తం చేస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్ర పటానికి పాలాభిషేకనీ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడ్జెట్ లో రక్షణ ,విద్య ,వైద్యం వ్యవసాయం, స్కిల్ డెవలప్మెంట్ లకు ఎంతో ప్రాధాన్యమని అన్నారు.

12 లక్షల వరకు టాక్స్ మినహాయింపు కోట్లాదిమందికి గొప్ప శుభవార్త అని తెలిపారు.50 లక్షల కోట్ల బడ్జెట్ కేటాయింపులనుప్రతిపక్షాలు జీర్ణించుకోలేకపోతున్నాయని అన్నారు.కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశ స్థితిగతినే మారుస్తుందని, బడ్జెట్ కేటాయింపులన్నీ వికసిత్ భారత్ లక్ష్యంగానే జరిగాయని , అన్ని వర్గాలకు న్యాయం చేసే విధంగా కేంద్రమంత్రి నిర్మల సీతారామన్ చారిత్రక బడ్జెట్ ను ప్రవేశపెట్టారని అన్నారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చొప్పదండి అసెంబ్లీ కన్వీనర్ పేరుక శ్రావణ్ జిల్లా కోశాధికారి వైద రామాంజం మాట్లాడుతూ బడ్జెట్లో అన్ని వర్గాలకు మేలు చేసే విధంగా కేటాయింపులు జరిగాయన్నారు. ప్రధానంగా రక్షణ, విద్య, వైద్యం, వ్యవసాయం , స్కిల్ డెవలప్మెంట్ లకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని, అందుకు తగిన విధంగా బడ్జెట్లో భారీగానిధులుకేటాయించారన్నారు.

ముఖ్యంగా క్యాన్సర్ తో పాటు 36 రకాల ప్రాణాంతక వ్యాధులకు సంబంధించిన మెడిసిన్ పై కస్టం డ్యూటీ నుంచిమినహాయించడంతో వాటికి సంబంధించిన మందులు ఇకపై చౌకగా లభిస్తాయన్నారు. ప్రభుత్వాసుపత్రుల్లో క్యాన్సర్ డే కేర్ సెంటర్లు ఏర్పాటు చేయడం, క్యాన్సర్ పేషెంట్లకు అవసరమైన మందులు చౌకగా లభించే విధంగా బడ్జెట్లోకేటాయింపులు జరపడం శుభపరిణామన్నారు. కిసాన్ క్రెడిట్ కార్డు పరిమితి మూడు లక్షల నుండి 5 లక్షల వరకు పెంపు, పప్పుధాన్యాల ఉత్పత్తికి సమృద్ధి పథకం, పండ్లు కూరగాయల ఉత్పత్తికి కొత్త పథకం ప్రారంభం చేయడం, పీఎం ధన్ ధాన్య కృషి యోజన పేరుతో కొత్త పథకాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టడం లాంటివి రైతాంగానికి ఎంతో తోడ్పాటునిస్తాయన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో సంపదను సృష్టించడం కోసం గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మరింత మెరుగుపరచడానికి బడ్జెట్లో భారీ కేటాయింపులు జరిగాయన్నారు.50 లక్షల కోట్ల బడ్జెట్ కేటాయింపులు చారిత్రకమైందని,బడ్జెట్ కేటాయింపులన్నీ అన్ని వర్గాలకు, ముఖ్యంగా పేద మధ్యతరగతి ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉందన్నారు. ఉచితాల పేరుతో ప్రజలను మాయ చేసే వాళ్లకు కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ కేటాయింపులు మింగుడు పడడం లేదన్నారు. బడ్జెట్ కేటాయింపులు ప్రతిపక్షాలకు ,కొన్ని వర్గాలకు భయం కలిగించిందని, అమెరికా డీప్ స్టేట్, చైనా,పాకిస్తాన్ సోనియా, రాహుల్,కమ్యూనిస్టులు,మావోయిస్టులు ,అర్బన్ నక్సల్స్, నేరగాళ్లు, మాఫియా లకు దేశం అంటే ద్వేషం నింపుకున్న ప్రతి ఒక్కరిని ఈ బడ్జెట్ బడ్జెట్ భయపెట్టిందన్నారు. 12 లక్షల వరకూ ఇన్కమ్ టాక్స్ లేదని తెలిసిన కోట్లాదిమంది ప్రజలు ఆనందంలో ఉంటే , ప్రతిపక్షాలు మాత్రం ఈ విషయాన్ని జీర్ణించుకోలేక దుఃఖంలో ఉన్నాయన్నారు . ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ అధ్యక్షులు కోల అశోక్,సదాల భాస్కర్, బొమ్మ కంటి రాజిరెడ్డి, గాలిపెల్లి శ్రీనివాస్,సుద్దాల రవీందర్ రెడ్డి,సర్వ శీను,తాళ్ల రాజశేఖర్ రాజేంద్రప్రసాద్,హర్ష రాజు,వొడ్నాల రాజు,ప్రణయ్,ప్రభాకర్ రెడ్డి,మహేష్ భార్గవ్,కట్ల వెంకటేష్,కుమార్ కొమురయ్య,అనిల్ శ్రీనివాస్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముత్యం పేట గ్రామంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన నరేష్ పార్థివ దేహానికి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే

**హైదరాబాద్ పెన్ పవర్:**జగిత్యాల జిల్లా చొప్పదండి నియోజకవర్గంలోని మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలో మంగళవారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మల్యాల నరేష్ పార్థివ దేహానికి చొప్పదండి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ నివాళుర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.చొప్పదండి మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ వెంట మల్యాల మాజీ జడ్పీటిసి రామ్మోహన్ రావు,పిఏసిఎస్ చైర్మన్ సాగర్ రావు,ముత్యంపేట మాజీ సర్పంచ్ తిరుపతి రెడ్డి, మండల బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జనగం శ్రీనివాస్, నాయకులు దేవరాజం, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కులగణన సర్వే తప్పుడు తడకలు కాకి లెక్కలు

**హైదరాబాద్ పెన్ పవర్:**రాష్ట్ర ప్రభుత్వం జరిపించిన కులగణన సర్వే తప్పుల తడకగా,

కాకి లెక్కలతో అశాస్త్రీయంగా ఉందని, రాజన్న సిరిసిల్ల జిల్లా చొప్పదండి నియోజకవర్గంలోని బోయినిపల్లి మండల బిఆర్ఎస్ నాయకుడు,మాజీ కో-ఆప్షన్ సభ్యుడు మహ్మద్ ఆజ్జు అన్నారు.

కులగణన సర్వే పై బుధవారం మండల మీడియాకు ఓ ప్రకటనను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పదేళ్లలో తెలంగాణ జనాభా కేవలం 2లక్షలు మాత్రమే పెరిగిందని ఈ ద్వారా పేర్కొనడం విడ్డూరంగా ఉందని బోయినిపల్లి మండల మాజీ కో-ఆప్షన్ సభ్యుడు మహ్మద్ ఆజ్జు అన్నారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 2014లో జరిపించిన ాఖా ప్రకారం బీసీలు (ముస్లింలలోని బీసీలు కాకుండా) 52% అని నిర్ధారణ కాగా,

అదిప్పుడు 46%శాతమేనని ప్రభుత్వం వెల్లడించడం,6% తగ్గించి చూపడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు.బీసీల జనాభాను తగ్గించి చూపడమే కాక,ఈ తప్పులతడక సర్వే నివేదికను మంత్రిమండలిఆమోదించడం,చట్టసభల్లో ప్రవేశపెట్టి ప్రజలకు తప్పుడు సమాచారమిచ్చి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడం తీవ్ర అభ్యంతరకరమని అన్నారు.రాజ్యాధికారంలో బీసీలను భాగస్వాములను చేయాలన్న చిత్తశుద్ధి అధికార పార్టీలో పూర్తిగా లోపించిందని అయిన మండిపడ్డారు.కామారెడ్డి డిక్లరేషన్ ను అమలు చేసే ఉద్దేశం ఈ ప్రభుత్వానికి ఏ కోశానా కూడా లేదనేది ఈ అశాస్త్రీయ కులగణన సర్వేతోతేటతెల్లమయ్యిందన్నారు.బీసీల పట్ల కాంగ్రెస్ పాలకులకు చాలా చులకన భావం నెలకొందని చెప్పడానికి మంత్రిమండలి కూర్పే ఒక ప్రబల నిదర్శనమని అన్నారు.

బీసీలలో అత్యధిక సంఖ్యలో ఉన్న మున్నూరుకాపు,యాదవ్,ముదిరాజ్,కుర్మలకు మంత్రివర్గంలో చోటివ్వకపోవడం,రాజ్యాధికారంలో న్యాయమైన వాటా దక్కకపోవడం శోచనీయమని ఆవేదన వ్యక్తంచేశారు.కులగణన సర్వేలో చోటుచేసుకున్న తప్పులను వెంటనే సరిదిద్దాలని,ఇచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% రిజర్వేషన్స్ కల్పించాలని,కేబినెట్ విస్తరణలో నలుగురు బీసీలకు స్థానం కల్పించాలని కాంగ్రెస్ పార్టీని ఆయన డిమాండ్ చేశారు.

అన్ని రంగాలలో తీవ్ర అన్యాయానికి గురవుతున్న బీసీలను బీఆర్ఎస్ మరింత సంఘటితపరుస్తూ న్యాయమైన హక్కులు,వాటా కోసం నిరంతరం పోరాడుతుందని అయన స్పష్టం చేశారు.

## కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య



**రంగారెడ్డి: పెన్ పవర్:** రాచకొండ కమిషనరేట్ మీర్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సర్వోదయ నగర్ మంత్రాల చెరువులో ఒక వ్యక్తి చెట్టుకి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడు మీర్పేట్ గ్రామానికి చెందిన వెంకటేష్(50) గా గుర్తించారు. కుటుంబ కలహాల వల్ల మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానికులు తెలిపారు. స్థానికుల సమాచారం మేరకు సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఉస్మానియా హాస్పిటల్ కి తరలించి కేసు నమోదు దర్యాప్తు చేపట్టారు.

## ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక

**భద్రాద్రి కొత్తగూడెం పెన్ పవర్:** బూర్గంపాడు మండల ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్‌నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం మండల కేంద్రమైన బూర్గంపాడు లోని ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ లో జరిగిన సమా వేశానికి సీనియర్ పాత్రికేయులు తోకల మోహన్ రావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. నూతన కమిటీ అధ్యక్షులుగా బిజ్జెం. వెంకటరామిరెడ్డి( సాక్షి), ప్రధాన కార్యదర్శిగా జి.ప్రవీణ్ కుమార్ ( వెలుగు), కోశాధికారి గా గోడపర్తి .రాంబాబు (వార్త ) లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిధంగా గౌరవ అధ్యక్షులు గా తోకల. మోహన్ రావు, గౌరవ సలహాదారు లుగా కొండారెడ్డి, అజ్మీర వెంకన్న, ఉపాధ్యక్షు లుగా మారుడి. చంద్రశేఖర్ రెడ్డి, మండపాటి. వెంకటరెడ్డి, రాము, సహాయ కార్యదర్శులుగా గొట్టేముక్కల. అన్వేష్ రాజ్, పల్లంటి రమేష్, ఎన్నుకున్నారు. అదేవిధంగా ఆర్గ నైజింగ్ సెక్రట రీ బర్ల జోష్, ప్రచార కార్యదర్శి తేజవత్. గాంధీ, కమిటీ సభ్యులుగా జక్కిరెడ్డి. మల్లారెడ్డి, పోలిన రామకృష్ణ, చారి, దుద్దుకూరి మురళీకృష్ణ, కం దుకూరి శ్రీనివాస చారి, మహేష్ లను ఎన్నుకు న్నారు.

**జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేస్తాం:**

జర్నలిస్టుల సంక్షేమ కోసం కృషి చేస్తామని నూతన అధ్యక్ష, కార్యదర్శులు బిజ్జెం వెంకటరామి రెడ్డి, జి.ప్రవీణ్ కుమార్ లు అన్నారు. జర్నలిస్టు లకు ఇళ్ల స్థలాల సాధన, ఇన్సూరెన్స్ ఏర్పాటు కృషి చేస్తామని వారు తెలిపారు. ప్రెస్ క్లబ్ ఆధ్వ ర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టను న్నట్లు వారు పేర్కొన్నారు.

## పార్లమెంట్లో ప్రవేశపెట్టిన లేబర్ కోడ్లుల ను తక్షణమే రద్దు చేయాలి

**దేవరకొండ ఫిబ్రవరి 5: పెన్ పవర్:**కేంద్ర కార్మిక సంఘాలు పిలుపు మేరకు ఏఐటీయూసీ, సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సర్కిల్లో నిరసన తెలియజేసి కేంద్ర బడ్జెట్ పత్రాలను దగ్ధం చేయడం జరిగింది కార్యక్రమాన్ని ఉద్దేశించి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి. వీరశేఖర్, ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఏం. నరసరావు లు మాట్లాడుతూ... లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేయడం జరుగుతుందని అన్నారు. స్వాతంత్రం ముందు నుంచి కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసినదని కోవిడ్ కాలంలో దుర్మార్గంగా పార్లమెంట్లోనూ బయట ఎటువంటి చర్చ జరగకుండా 2019 వేతనాలు కోడును 2020లో పారిశ్రామిక సంబంధాల కోడ్ ను సామాజిక భద్రత, వృత్తి భద్రత ఆహారం మరియు పని పరిస్థితుల కోడు ల ను ఆమోదించింది. రెండు రోజుల్లో రాష్ట్రపతి ఆమోదముద్ర పొందింది, రూల్స్ ఆమోదించి మోదీ ప్రభుత్వం ఎప్పుడైనా అమలు చేయడానికి సిద్ధంగా ఉందని అన్నారు. కార్మిక వర్గానికి ప్రస్తుతం ఉన్న కొద్దిపాటి హక్కులను కుదించడమే లేబర్ కోడ్ ల ముఖ్య ఉద్దేశం అని కార్మిక వర్గానికి వ్యతిరేకంగా ప్రభుత్వ విధానాలు అమలు జరిపితే తిరుగుబాట్లు అని వార్యం అన్నారు. సమ్మెలు చేయకుండా నిబంధనలు లేబర్ కోడులో తీవ్రతరం చేశారని ఆరోపించారు. కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ బోనస్ కనీస వేతనాలు లాంటి ప్రాథమిక చట్టాలు అమలు అధోగతి పట్టిందన్నారు.కావున తక్షణమే4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

# ఇంచార్జ్ ఏడి ఇష్టారాజ్యం

**వరంగల్: పెన్ పవర్:**హనుమకొండ మైనింగ్ శాఖలో ఇన్చార్జి ఏ డి ఇష్టారాజ్యం కొనసాగుతుం దన్న ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి గత రెండు నెలల క్రితం హనుమకొండ మైనింగ్ శాఖ ఏడి సెలవు పై వెళ్లడంతో వరంగల్ ఏ డి అదనపు బాధ్యతలు తీసుకున్నట్లు తెలిసింది దీంతో దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్కబెట్టుకోవాలి అన్న రీతిలో ఆయన అవినీతి బాగోతానికి తెరలేపినట్లు జిల్లా ప్రజలు ఆరోపిస్తున్నారు ఎవరేమనుకుంటే నాకేమి లే అన్న రీతిలో ఆయన ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ అనుమతులు లేకుండా నడుపుతున్న క్రషర్ యజమానుల వద్ద అడ్డగోలుగా మామూలు దండుకున్నట్టు జిల్లా ప్రజలు ఆరోపిస్తున్నారు హనుమకొండ జిల్లాలోని కాజీపేట మండలంలో గల శ్రీరామాంజనేయ స్టోన్స్ క్రషర్ పరిధికి మించి పనులు జరుగుతున్న మైనింగ్ అధికారులు చూసి చూడనట్లు ఎందుకు ఉంటున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు ప్రతినెల ఆ క్రషర్ యజమాని తీసుకునే పరిమిట్ల కంటే ఎక్కువ మొత్తంలో మైనింగ్ చేస్తూ ఉన్నప్పటికీ అధికారులు ఉదాసీనంగా ఉండడం వెనుక కారణాలు ఏమిటంటే ప్రజలు బహిరంగంగా విమర్శిస్తున్నారు శ్రీ రామాంజనేయ క్రషర్ నిర్వహణకు సరైన రీతిలో అనుమతులు లేకున్నా చర్యలకు మైనింగ్ శాఖ అధికారులు చర్యలు ఎందుకు తీసుకుంటాలేరని ప్రశ్నిస్తున్నారు సర్వేనెంబర్ 69 లో ఉన్న పరిధికి మించి తవ్వకాలు జరుపుతున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు ఎన్నోసార్లు మైనింగ్ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు మామూళ్ల మత్తులో ఉండి తూతూ మంత్రంగా తనిఖీలు చేసి ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని గ్రామస్తులు బహిరంగంగా విమర్శిస్తున్నారు. ప్రభుత్వ వనరులను కాపాడవలసిన మైనింగ్ శాఖ అధికారులు మామూలు మత్తులో తూలుతూ ప్రజాధనానికి గండి కొడుతున్నారని మండల ప్రజల ఆరోపిస్తున్నారు సంబంధిత అధికారులు శ్రీరామాంజనేయ స్టోన్ క్రషర్ పై తనిఖీ చేసి గత కొంతకాలంగా అనుమతులకు తీసిన దానిపై సర్వే చేసి చర్య తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు పరిధికి మించి తీసిన మెటల్ పై పెనాల్టీవేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**అవినీతిపరులకు ఆయనే అండ దండ**

అనుమతులు లేకుండా జిల్లాలో క్రషర్లు నిర్వహిస్తున్న వారికి ఆయనే అండ దండ అన్న విమర్శలు జిల్లాలో వినిపిస్తున్నాయి హన్మకొండ జిల్లాలోని ధర్మసాగర్ మండలంలో గల స్త్రీ శక్తి స్టోన్స్ క్రషర్ పై మైనింగ్ అధికారులు చర్యలు తీసుకుపోవడం దేనికి సంకేతం అని ప్రజలు చర్చించుకుంటున్నారు గత కొన్ని సంవత్సరాల క్రితం ధర్మసాగర్ మండలంలోని స్త్రీ శక్తి స్టోన్స్ క్రషర్ మండలంలోని ఓ కులం చెందిన కొంతమంది కార్మికులకు ప్రభుత్వం కేటాయించింది అయితే వారు ఆ క్వారీని నడపడంలో ఇబ్బందులు ఏర్పడగా మైనింగ్ శాఖ అధికారులు లీజు పేరుతో ఒకరికి కట్టబెట్టడం వెనుక మైనింగ్ అధికారుల ప్రమేయంపై అనేక అనుమానాలు వినిపిస్తున్నాయి కార్మికులు వృత్తిపని ద్వారా చేసుకుని కుటుంబాలను పోషించుకునే విధంగా అనుమతులు ఉండగా లీజు తీసుకున్న వ్యక్తి అక్రమంగా బ్లాస్టింగ్ చేస్తూ పెద్ద మొత్తంలో మైనింగ్ తవ్వకాలు జరుగుతున్నట్లు మండల ప్రజల ఆరోపిస్తున్నారు అనుమతులు లేకుండా అక్రమంగా నిర్వహిస్తున్న భారీ యజమానుల పైన చర్యలు తీసుకోకపో వడం ప్రజల్లో పెద్ద ఎత్తున అనుమానాలు చోటుచేసుకున్నాయి ఇన్చార్జి ఏడిగా ఉన్న అధికారి అనుమతులు లేని పోరి యజమానుల వద్ద నుండి పెద్ద మొత్తంలో మామూలు దండుకొని అనుమతులు ఇస్తున్నట్లుగా జిల్లా ప్రజలు ఆరోపిస్తున్నారు అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న వారి క్రషర్లపైన మైనింగ్ అధికారులు చర్యలు తీసుకున్నట్లయితే ఆ కార్యాలయం ముందు ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి రొయ్యల రాజు అధికారులను కోరారు.

# కాళేశ్వరంలో ఘనంగా కుంభాభిషేకం నిర్వహించాలి.

**జయశంకర్ భూపాలపల్లి, ఫిబ్రవరి 5 పెన్ పవర్:**కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానం కాళేశ్వరంలో ఈ నెల 7వ తేదీ 9వ తేదీ వరకు నిర్వహించనున్న కుంభాభి షేకం మహోత్సవాలకు విచ్చేయు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో కుంభాభి షేకం మహోత్సవాలు నిర్వహణపై దేవాదాయ, పంచాయతి రాజ్, విద్యుత్, వైద్య, ఇరిగేషన్, పోలీస్, అగ్నిమాపక, ఆర్టీసీ, సమాచార శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళేశ్వరం బస్టాండ్ నుండి గోదావరి నది వరకు మరియు బస్టాండ్ వద్ద గల దేవస్థానం ఆర్చి గేటు నుండి శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం ముందుగల ఆర్చ్ గేట్ వరకు మరియు దేవస్థానం బయట ఆవరణ మొత్తం ప్రత్యేక స్వీపర్లను నియమించి ప్రతిరోజు పారి శు ధ్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. కుంభాభిషేకం జరుగు (3) రోజులు ప్రధాన ఘాట్ మరియు విఐపి ఘాట్ వరకు మొత్తం ప్రత్యేక పారిశుధ్య కార్మికులను నియమించి పరిశుభ్రత పనులు చేపట్టాలని ఆదేశించారు. 5వ తేదీ నుండి పారిశుధ్య కార్యక్రమాలు ప్రారంభించాలని తెలిపారు. మహదేవపూర్ నుండి కాళేశ్వరం వరకు రహదారిపై ప్రమాదకరముగా ఉన్నగుంతలను పూడ్చాలని సూచించారు. 7 నుండి 9 వ తేదీ వరకు 3 రోజులు అత్యవసర వైద్య సేవలు నిమిత్తము అన్ని సదుపాయములతో కూడిన మెడికల్ క్యాంపు పాత దేవస్థానం కార్య నిర్వహణ అధికారి కార్యాలయంలో ముందు ఏర్పాటు



చేయాలని తెలిపారు. గోదావరి నది వద్ద మరియు దేవస్థాన ప్రాంగణములో భక్తులకు మంచినీటి వసతికి గాను ఆర్.ఓ. వాటర్ డ్రమ్ముల ద్వారా మంచినీటి సౌకర్యాలు కల్పన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆలయ వెనుక భాగంలో గల మరుగు దొడ్లను వినియోగం లోకి తేవాలని ఆదేశించారు. పోలీస్ శాఖ 3 రోజులు శాంతి భద్రతల నిర్వహణ మరియు పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. 9వ తేదీ ఉదయం 10.42 గంటలకు కుంభాభిషేకం చేయుటకు పీఠాధిపతులు, వేద పండితులు, విఐపిలు గోపురాల పైకి మరియు ప్రధాన దేవాలయముల పైకి వెళ్లాల్సి ఉన్నదని ఆ సమయంలో రద్దీ తో భక్తులకు ఇబ్బంది కలుగకుండా ప్రత్యేక బందోబస్తు నిర్వహించాలని సూచించారు.మత్స్య శాఖ ద్వారా గోదావరినది వద్ద 10 మంది గజ ఈతగాళ్లను ఏర్పాటు చేయాలని స్పష్టంచేశారు. ప్రమాదకరమైన స్థలాలను గుర్తించి ప్రమాద హెచ్చరికల ఎర్ర జెండాలు ఏర్పాటు చేయాలని తెలిపారు.

అగ్నిమాపక వాహనము ద్వారా నీటితో ఆలయ 4 గోపురములు శుద్దీకరణ చేయాలన్నారు.. నీటి పారుదల శాఖ గోదావరి నదిలో డేంజర్ జోన్లను గుర్తించి ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. తాత్కాలిక నీటి షవర్లను వృద్ధుల, చిన్న పిల్లల సౌకర్యార్థమై ఏర్పాటు చేయాలని తెలిపారు. స్త్రీలు బట్టలు మార్చుకొనుటకు తాత్కాలిక గదులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆర్టీసీ ద్వారా కుంభాభిషేకం జరుగు 3 రోజులు వివిధ ప్రాంతముల నుండి కాళేశ్వరమునకు ప్రత్యేక ఆర్.టి.సి.బస్సుల సౌకర్యము ఏర్పాటు చేయాలన్నారు. కుంభాభిషేకం జరుగు 3 రోజులు కాళేశ్వరము గ్రామమునకు మరియు దేవాలయమునకు 24 గంటలు నిరాతంకముగా విద్యుత్ సౌకర్యము కల్పించాలని సూచించారు. ప్రత్యామ్నాయ సరఫరాకు ఏర్పాటు చేయాలని తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రవచన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. గోదావరి నదిలో స్నాన ఘట్టాల వద్ద ప్రమాదాలు జరుగకుండా ప్రత్యేక అధికారులను సిబ్బందిని ఏర్పాటు చేసి తగు చర్యలు జాగ్రత్తల చర్యలు చేపట్టాలని ఆదేశించారు. భక్తులకు ప్రమాదాలు జరుగకుండా ఉండుటకు ఇసుక లారీలను నియంత్రణ చేయాలని

సూచించారు. దేవాలయాన్ని వైద్యుతీ కరణ లైటింగ్ ఏర్పాటు చేయాలని, పోస్టర్స్ ,కరపత్రములు, ఆహ్వాన పత్రికలు, ఫ్లెక్సీలు ద్వారా ప్రచారం చేయాలని పేర్కొన్నారు. భక్తులకు అన్నదానం మరియు విధులు నిర్వహించే సిబ్బందికి, వాలంటీర్లకు భోజన, వసతి సౌకర్యాలు కల్పించాలని దేవాలయ అధికారులను ఆదేశించారు.